

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు 8


# సాగర్లో ప్రముఖుల సందడి





## చీఫ్ సెక్రటరీ, హైకోర్టు న్యాయమూర్తి పర్యటన

## బుద్ధవనం సందర్శించిన రిటైర్డ్ డిజిపి

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో రెండు రోజులుగా ప్రముఖులతో సందడి నెలకొంది. నాగార్జున సాగర్ ఆంధ్ర ప్రాంతంలోని ఏపీఆర్జెసిలో శని, ఆదివారాలలో కళాశాల సర్వోత్సవాలు నిర్వహించారు. ఈ కళాశాలలో 1975 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరైనారు. దీంతో సాగర్లోని ఆంధ్ర ప్రాంతం, తెలంగాణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు గెస్ట్ హౌసులు అతిథులతో నిండిపోయాయి. ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వారందరూ ఈ కళాశాల స్వర్ణోత్సవాలకు హాజరు కావడంతో నాగార్జునసాగర్ లో ఉన్నత స్థాయి అధికారుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం నాడు నాగార్జునసాగర్‌కు చేరుకొని ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం హిల్ కాలనీలోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు గడిపారు.సాగర్‌కి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి, రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి కళాశాల సర్వోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాగర్లోని బుద్ధవనాన్ని తన క్లాస్మేట్స్ తో కలిసి సందర్శించారు. వీరికి బుద్దవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్దవనం విశేషాలను తెలియజేసి బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరితోపాటు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్, జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,పెద్దవూర రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్సై ముత్తయ్య, విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు వీరి వెంట ఉన్నారు.

# చీఫ్ సెక్రటరీకి స్వాగతం పలికిన కలెక్టర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే .రామకృష్ణారావు ఆదివారం నాగార్జునసాగర్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొనే నిమిత్తం నాగార్జున సాగర్ వెళుతూ మార్గ మధ్యంలో నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చారు. నల్గొండకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావుకు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధరణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్రా లక్ష్మి ,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎండి ,ఐఏ ఎస్ అధికారి భవేష్ మిశ్రా,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,పలువురు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గతంలో తాను నల్గొండ జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు .నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,జిల్లా పశు సంవర్దక శాఖ అధికారి రమేష్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఫలితాలపై పార్టీ నాయకులతో విశ్లేషిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గం లో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలపై పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్షించారు. వస్తున్న ఫలితాలు ఎక్కువ చోట్ల అనుకూలంగా ఉన్న కొన్ని చోట్ల ప్రతికూలంగా వస్తున్నడంతో సమీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన గ్రామాలలో వారు ఓడిపోయి రెబల్ అభ్యర్థులు గెలవడం విశేషం. నడిగూడెం మండలం రామచంద్రపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో పాటు అన్ని పార్టీలు బలపరిచిన అభ్యర్థిని సామాన్య తెలుగుదేశం కార్యకర్త ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓడించడం విశేషం. కోదాడ మండలం ఎర్రవరం రామలక్ష్మీపురం గ్రామాల్లోనూ రెబల్ అభ్యర్థులే గెలుపొందారు. టిఆర్ఎస్ పార్టీ సైతం టిఆర్ఎస్ పార్టీ సైతం కొన్ని గ్రామాల్లో సత్తా చాటింది. ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డితో జరిగిన సమీక్ష సమావేశంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తోపాటు పలువురు నియోజకవర్గ స్థానిక నాయకులు పాల్గొన్నారు.ల

# మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**పార్టీ అధికారంలోకి రాగానే మల్లయ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం**

**మృతుని కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత**

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నూతనకల్, మేజర్ న్యూస్:** ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన ఉప్పుల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మృతుడు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని,అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు గడవకముందే హత్యా రాజకీయాలను మొదలుపెట్టి ప్రజలను ఆగం చేస్తుందని మండిపడ్డారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేసింది లేదని, ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు.గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలన కాలంలో ఎలాంటి అత్యా రాజకీయాలకు తావు లేకుండా పరిపాలనను శుభప్రదంగా నడిపించడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలోనే ఓడిపోతామనే భయంతో హత్య రాజకీయాలను మొదలుపెట్టిందని విమర్శించారు.చిత్తశుద్ధి ఉంటే ఇప్పటినుండి అయినా సరియైన పాలనను అందించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా ఉద్యోగం ఇప్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు.ఏ కార్యకర్త కూడా భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గుండాలు ఎన్ని అరాచకాలు సృష్టించినా,ఎన్ని ఎత్తులు వేసినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం హర్షనీయమన్నారు. గెలుపొందిన సర్పంచులకు,వార్డు సభ్యులకు,స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన అభ్యర్థులకు శుభాభినందనలు తెలియజేశారు.రానున్న రోజులలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం (మిగతా వార్త 2వ పేజీలో)

# గామపంచాయతీ ఎన్నికలల్లో రెండవ క్యాడర్‌తో కాంగ్రెస్ ఓటమి





**హాలియా, మేజర్ న్యూస్.** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల యుద్ధంలో రెండవ క్యాడర్ తో కాంగ్రెస్ ఓటమి పాలైన గ్రామపంచాయతీలు, రామడుగు,చింతగూడెం, నాగార్జునసాగర్ నియోజకవర్గ జానారెడ్డి కాంగ్రెస్ కంచుకోట గత ఎన్నికలలో మాజీ మంత్రి జానారెడ్డి తనయులకి రామడుగు, చింతగూడెం అత్యధిక ఓట్లు తో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి కి ఓట్లు వేయడం జరిగినది. రెండవ క్యాడర్ నాయకులకు గ్రామాల పగ్గాలు చేతికి ఇవ్వడంతో పేదలకు అందాల్సిన వసతులు లేక పేదలకు ఇండ్లు గ్రామ విషయాలలో ప్రజలతో చర్చించకుండా సొంత నిర్ణయాలు చేయడంతో చింతగూడెం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ ఓటమిపాలవడం జరిగినది, రామడుగు సర్పంచ్ మజ్జిగపు నర్సిరెడ్డి 218 ఓట్లు మెజార్టీతో రాగా, రెండు వార్డులు కాంగ్రెస్,ఆరు వార్డులు బిఆర్ఎస్ కైవాసం చేసుకున్నాయి, చింతగూడెం సర్పంచి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి తగుళ్ల అంజయ్య 32 ఓట్లతోగెలుపొందడం జరిగినది, మూడు వార్డులు టిఆర్ఎస్ రాగా 5 వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయి, రెండవ కేడర్ కి అప్ప చెప్పకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాళ్ల కే అవసరాలు తెలుసుకొని చర్చించినట్లయితే సమస్యలు రావని ప్రజలు అనుకుంటున్నారు.

## మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఖాయమని, ప్రజలు కోరుకున్న పరిపాలన అందించడం తధ్యమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, గుండాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టినా ఓపిక, సహనంతో, సంయమనం పాటిస్తూ ముందుకు వెళ్లేలా ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్,ఎమ్మెల్సీ కోటిరెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి నరసిం హారెడ్డి గుజ్జ యుగంధర్ రావు దయాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, గాజుల తిరుమలరావు,జక్కి పరమేష్, పెద్దింటి మధు, చురకంటి మధు,గాడ్గుల లింగరాజు,చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్,రేసు వెంకటే శ్వర్లు, జటంగి కృష్ణ,గుగులోతు కోటేష్, మహేశ్వరం మల్లికార్జున్,మందడి సోమిరెడ్డి,ఉప్పుల వీరు యాదవ్, నర్సింగ్ నాయక్,సురేందర్ నాయక్,నాగు నాయక్,కప్పల రామ్మూర్తి,పసునూటి అయోధ్య, మున్న లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి





**చౌటుప్పల్,మేజర్ న్యూస్:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలల్లో భాగంగా చౌటుప్పల మండల పరిధిలోని పంతంగి గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ..ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన తుర్పింటి కవిత-రవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల సర్పంచ్ ఫలితాలు ఇవే

**రామన్నపేట, మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతి ఎన్నికల్లో భాగంగా రెండవ విడత పోలింగ్ లో రామన్నపేట మండలంలోని 24 గ్రామాల్లో 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 6 మంది బి.ఆర్.ఎస్ అభ్యర్థులు, ఇద్దరు సిపిఎం, ఒక్కరు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. గ్రామాల వారీగా చూస్తే, లక్ష్మాపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి పులిపల్లుల సునీత వీరస్వామి, కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బద్దం యాదమ్మ యాదగిరి, నీర్నెముల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి, తుమ్మలగూడెం గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి గర్దాసు విక్రం, బోగారం గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి కూనూరు సాయి కుమార్ గౌడ్, వెల్లంకి గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఈడెం రాధా శ్రీనివాస్, సర్నేని గూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గంగదేవి స్వామి, దుబ్బాక గ్రామంలో సిపిఎం అభ్యర్థి గట్టు నర్సింహ, మునిపంపుల గ్రామంలో సిపిఎం అభ్యర్థి బొడ్డుపల్లి వెంకటేశం, ఎన్నారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వెల్లపల్లి జనని నర్సింహరావు, కుంకుడుపాముల గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి గొలుసుల సత్తయ్య, నిదానపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నారపాక మాధవి యాదయ్య (ఏకగ్రీవం), బి.తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వరలక్ష్మి పిచ్చిరెడ్డి, ఇస్కిళ్ళ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకట్ రెడ్డి, పల్లివాడ గ్రామంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంభంపాటి శ్రీను, రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గరిక సత్యనారాయణ, కొమ్మాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మారెపల్లి మల్లారెడ్డి, జనంపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బండ అంజిరెడ్డి, సూరారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బంటికి శ్రీను (ఏకగ్రీవం) లు గెలుపొందారు. ఇంకా 4 గ్రామాలు సిరిపురం, బాచుప్పల, కక్కిరేణి, ఉత్తటూరు గ్రామాల ఫలితాలు తెలియాల్సి ఉంది.

## ఈటూరు గ్రామానికి ఇచ్చిన హామీలు నెరవేరుస్తా



**నాగారం, మేజర్ న్యూస్ః** ఎన్నికలకి ముందు తన గ్రామ ప్రజలకి ఇచ్చిన హామీలన్నీ ఏ ఒక్క దాన్ని వదలకుండా విడుతల వారీగా అమలు చేస్తానని ఇటీవల ఎన్నికైన ఈటూరు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని , ఊరికి సేవ చేసే భాగ్య సర్పంచ్ గా అవకాశం దక్కడం అనేది ఒక గొప్ప విషయమని అన్నారు.గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతోనే గ్రామంలోకి వచ్చి తనకి ఉన్న దాంట్లో నుంచి ఊరు అభివృద్ధికి కొంత ఖర్చు చేశానని. తనకి ఎప్పుడు ప్రజా సేవే ముఖ్యమని ప్రజలకి నిరంతరం అందుబాటు లో ఉండటం వారి సమస్యలు వినటం మనకి తోచిన పద్ధతుల్లో పరిష్కరించాటమే ముఖ్యమని అన్నారు. గత మూడు నాలుగేళ్లుగా ఈటూరు గ్రామంలో తాను చేస్తున్న అభివృద్ధి మరియు సేవ కార్యక్రమాలని చూసి ప్రజలు తనకు ఈ అవకాశం కల్పించారని అన్నారు.సర్పంచ్ పదవిని బాధ్యతగా నిర్వహించి ఇచ్చిన హామీలన్నీ విడుతల వారీగా అమలు చేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు.ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ఈటూరు గ్రామానికి ప్రజలకి రుణపడి ఉంటానని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక..

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**నాగారం, మేజర్ న్యూస్ః** సూర్యాపేట జిల్లా నాగారం మండలం తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం ఈటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి (ఫుట్ బాల్ గుర్తు) సర్పంచి గా పోటీ చేసి ఉత్కంఠ భరితంగా లక్కీ డా లో గెలుపొందిన వంగూరి దామోదర్ ను ఆయనతో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మందుల సామేలు 50 మంది కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని, కొత్త పాత ఎలాంటి విభేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త చేరే విధంగా కృషి చేయాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసికట్టుగా ఐకమత్యంగా పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య, ఈటూరు మాజీ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాంపల్లి సోమన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు గంట సోమిరెడ్డి, బండి ఉప్పలయ్య, రాపాక శ్రీనివాస్, కన్నెబోయిన యాదగిరి గంగిఅవులయ్య, ఎల్లయ్య, లింగయ్య, వెంకన్న శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** గ్రామ మౌలిక సదుపాయాలు,సమస్యల కోసం కృషి చేస్తానని చౌటుప్పల మండల పరిధిలోని తుప్రాన్ పేట కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్అభ్యర్థి గంధంసంతోష-ఆంజనేయులు అన్నారు.ఆదివారం గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజలను ఓటును అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ...డ్రైనేజీ సమస్యలను, సీసీ రోడ్లను వేయిస్తానని అన్నారు. నీటిసమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రంధాలయం ఏర్పాటు చేస్తామన్నారు.ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఆమె వెంట మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడి పూజ...



**నల్లగొండ టౌన్, మేజర్ న్యూస్ః** నల్లగొండ లోని రామగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మహాపడి పూజకార్యక్రమం వైభవం గా నిర్వహించారు. ఈ సందర్బంగా అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు అభిషేక ధాత జగిని వెంకన్న ఈ కార్యక్రమం లో చైర్మన్ కొలనుపాక రవికుమార్,నోముల శ్యామ్, అశోక్, బాలమల్లయ్య, శివ,బండారు వెంకన, జగిని వెంకన్న ,శంకర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మపురం గ్రామంలో ఉద్రిక్తత!

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** జిల్లాలోని మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్లో జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. కౌంటింగ్ వేళ ఒక్కసారిగా గందరగోళం ఏర్పడింది.కౌంటింగ్ హాల్ నుంచి గోడ దూకి బ్యాలెట్ పేపర్లు అపహరించారంటూ ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఆరోపణలు చేశారు.కౌంటింగ్ కేంద్రం ఎదుట బిఆర్ఎస్, రెబల్ అభ్యర్థుల భారీ ఆందోళ చేపట్టారు.న్యాయం జరిగే వరకు కౌంటింగ్ నిలిపివేయాలి అంటూ పోలీసులతో అభ్యర్థులు వాగ్వాదానికి దిగారు. టిఆర్ఎస్ %-% కాంగ్రెస్ %-% రెబల్ అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీగా మారిన ధర్మపురం పంచాయతీ ఎన్నికల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.కౌంటింగ్ పై అనుమానాలు వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు,అధికారపార్టీనాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరి స్తున్నారని విపక్షాల ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిర్లక్ష్య వైఖరికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.పరిస్థితి చేయి దాటకుండా భారీగా పోలీస్ బలగాల మోహరింప చేశారు.గ్రామంలో 144 సెక్షన్ విధించారు. ధర్మపురంలో హై టెన్షన్ కొనసాగుతుంది.

# గత ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారు

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని, అక్రమ సొమ్ము అధర్మం వైపు తను ఉండనని, వారం రోజులు డబ్బు,మద్యానికి బానిసలు కాకుండా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మూడో విడత ఎన్నికల ప్రచారంలో మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డబ్బు మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారు డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులు ఓటు వేయాలని తెలిపారు.మండలంలోని దండు మల్కాపురం గ్రామ టిఆర్ఎస్ అభ్యర్థి భూ కబ్జాదారుడని భూ కబ్జాలకు పాల్పడే వాళ్ళకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈడుదుల మస్తాన్ యాదవ్ ధర్మం వైపు ఉన్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్ బాబు ఓటు వేయాల్సిందిగా కోరారు. నిజాయితీగా ప్రజాసేవ చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకి అడుగు పెట్టానని, అక్రమ సొమ్ము అధర్మం వైపు తను ఉండనని అనుచరులను కూడా అక్రమం వైపు నిలబడరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నియోజవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మండల పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ, మొగుదాల రమేష్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. ఆదివారం మోత్కూర్ మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమంను దృష్టిలో ఉంచుకొని వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాపాలనను అందిస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్ల అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాగిబావి మీదుగా ప్రారంభమైన ప్రచార కార్యక్రమం ముశిపట్ల, దత్తప్ప గూడెం, పాలడుగు, అనాజిపురం, పాటిమట్ల గ్రామాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులు, నాయకులు,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్



**నాగారం, మేజర్ న్యూస్:** శాంతినగర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన షేక్ షహినయాకుబ్ వలి ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతినగర్ గ్రామానికి అన్ని విధాలుగా నిధులనుఇచ్చి గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు.వారి వెంట మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ సైదులు షేక్ జాన్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కమల్ మహబూ హుస్సేన్,నియోజకవర్గ యువజనకాంగ్రెస్ నాయకులు అక్బర్ పాషా, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ అక్బర్ యూత్ కాంగ్రెస్ నాయకులు భాష,నశీర్,నాగారం మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అక్బర్ పాల్గొన్నారు.

## నీతి నిజాయితీ గల వారినే ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి నిత్యం ప్రజల్లో ఉంటూ, నీతి నిజాయితీ గల నిస్వార్థ నాయకులకే ఓటు వేసి నిజమైన ప్రజా సేవకులనే గ్రామాలలో సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో 2 వ వార్డు, 10 వ వార్డులలో సిపిఎం పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు లోను కాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించగల నాయకులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పై, ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ, నిస్వార్థంగా ప్రజా సేవచేయాలనే ఆలోచన కలిగిన వామపక్ష బావజాలం ఉన్న, సిపిఎం పార్టీ బలపరచిన వారినే ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే, సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బలపరచిన అభ్యర్డులు కొంపల్లి గంగయ్య, పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యురాలు కొంపల్లి ముత్తమ్మ, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**గ్రామ మౌలిక సదుపాయాలు,సమస్యల కోసం కృషి చేస్తానని చౌటుప్పల మండల పరిధిలోని తుప్రాన్ పేట కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంధం సంతోష-ఆంజనేయులు అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజలను ఓటును అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ...డ్రైనేజీ సమస్యలను, సీసీ రోడ్లను వేయిస్తానని అన్నారు. నిటీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.గ్రంథాలయం ఏర్పాటు చేస్తామన్నారు.ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఆమె వెంట మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి కృష్ణ స్వామికి సన్మానం



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ఆరో వార్డు మెంబర్గా ఘన విజయం సాధించిన గుండ్లపల్లి కృష్ణస్వామి గౌడ్ కు ఆరవ వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గుండ్లపల్లి కృష్ణస్వామి వరుసగా నాలుగుసార్లు విజయం సాధించారని అన్నారు. ఆయన ప్రతిసారి ప్రజల ఆదరణతో మున్ముందుకు కొనసాగుతున్నారని అన్నారు. వరుసగా నాలుగవసారి వార్డు మెంబర్గా విజయం సాధించడం అద్భుతమని అన్నారు. గుండ్లపల్లి కృష్ణ స్వామికి ఎల్లప్పుడూ ప్రజల ఆదరణ బాగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి కృష్ణస్వామిని సర్పంచ్, వార్డు మెంబర్లు పలువురు ఘనంగా శాలువలు, పూలమాలతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ నూతన వార్డు మెంబర్లను ఆయన పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటం శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ సీసా రమేష్ గౌడ్, వార్డు మెంబర్లు కేతావత్ ఉపేందర్ నాయక్, బూడిద లాల్ పాషా గౌడ్, గుండ్లపల్లి బాలమణి, బి.ఆర్.ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల ఉపాధ్యక్షులు సీసా నరసింహులు గౌడ్ కార్యక్రమ నిర్వాహకులు గుండ్లపల్లి మణికంఠ స్థానిక నాయకులు తాడూరి కర్ణాకర్ రెడ్డి, ఎస్కే షమ్మీ, గుండ్లపల్లి వెంకటేష్, జాగిల్లాపురం రవి రాంపల్లి మహేష్, గడ్డమీది జయమ్మ, జి.లలిత, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా..



**సంస్థాన్‌నారాయణపురం మేజర్ న్యూస్:** ఈ ఎన్నికలలో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు.ఆదివారంనారాయణపురం మం డల కేంద్రంలోని అన్ని వార్డులలో తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా మా కుటుంబం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేద కుటుం బాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, గ్రామంలో ఉచిత అంబులెన్స్ నిన్ను సేవలను అందించామని ఓటర్లకు గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ఈ గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ ఎన్నికలలో నన్ను గెలి పిస్తే యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడల్లో ముందుకు రాణించేందుకు క్రీడా ప్రాంగణాన్ని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## పరీక్ష ప్యాడులను పంపిణీ



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** కీర్తిశేషులు శ్రీ గుడిపాటి పకీరు 7వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి ప్యాక్స్ చైర్మన్ గుడిపాటి సైదులు వారి సొంత గ్రామం వెలుగుపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలకు కావలసిన పరీక్ష ఫ్యాడులు కంపాక్స్ బాక్సులు పెన్నులు పెన్సిల్లు మొత్తం 3500/ రూపాయల విలువ గలిగిన సామాగ్రిని ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గొడుగు అబ్బయ్య సార్, పకీరు గారి మనవడు ధర్మారపు సాయి తేజ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్







## నియోజకవర్గ వ్యాప్తంగా 89. 55% నమోదు అయిన పోలింగ్

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గం లో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం నుండి ఓట్లు వేసేందుకు బార్లు తీరారు. వృద్ధు లు వికలాంగు లు ఓటేసేందుకు వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. దాదాపుగా పోలింగ్ మూసే సమయానికి ఓటింగ్ పూర్తయింది పోలింగ్ మూసిన తర్వాత ఓటర్లు లేరు. నియోజకవర్గ వ్యాప్తంగా 89.55% పోలైనట్లు అధికారులు తెలిపారు. కోదాడ మండలంలో 89.04, అనంతగిరి మండలం 91.02, చిలుకూరు మండలం 88.99, మోతే మండలం 86.90, మునగాల మండలం 88.78, నడిగూడెం మండలం 89.20% పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా నియోజకవర్గంలో మొట్టమొదటి ఫలితం కోదాడ మండలం కూచిపూడి తండా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు. రెండో ఫలితం కోదాడ మండలం అలవలపురంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి గెలుపొందారు.

## అభివృద్ధి మా ధ్యేయం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో ఇప్పటివరకు సిసి రోడ్లు సీఎం రిలీఫ్ పండ్లు మా గ్రామానికి ప్రతి ఊరుకు లింకు రోడ్లు గ్రామంలో నీటి సౌకర్యంకై బోర్లు డ్రైనేజీలు అతి తక్కువ సమయంలో ఎక్కువ నిధులు తెచ్చుకొని గ్రామాభివృద్ధికి నాకు సహకరించిన పెద్దలందరికీ నా పార్టీ సహాయ సహకారాలతో అభివృద్ధిలో భాగమయ్యాము ఇప్పటివరకు అదే ధ్యేయంతో సర్పంచ్ అభ్యర్థిగా పాకాల రాధా పరమేష్ గా నన్ను మంత్రి మండల పెద్దల అనుమతి తో. సర్పంచ్ గా అభివృద్ధి ధ్యేయంగా నా జెండా కాంగ్రెస్ నా ఏజెండా అభివృద్ధి మా గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు ఇంకా మిగిలి ఉన్న సిసి రోడ్లు అంబేద్కర్ కమ్యూనిటీ భవనం మైనార్టీలకు, ముదిరాజులకు, ప్రత్యేక నిర్మాణాలు ఇప్పటికే శాంక్షన్ అయినవి అదేవిధంగా ముందు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలంలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## పలు గ్రామాలలో పర్యటించిన జైవీర్ రెడ్డి



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం గ్రామంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి. మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న జైవీర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జైవీర్ రెడ్డి మాట్లాడుతూ 17 తారీకు జరగబోయే ఎలక్షన్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి గార్లకి ఎలాంటి పదవి లేకున్నా పిట్టలగూడెం గ్రామం అభివృద్ధి చేయాలని మా దగ్గరకు వచ్చి సీసీ రోడ్లు కట్టవారిగూడెం స్టేజి నుండి చండూరు వరకు డబల్ రోడ్డు మరియు పిట్టలగూడెం గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్,అంగన్వాడి కేంద్రం , హెల్త్ సెంటర్, ఫస్ట్ విడత 27 ఇందిరమ్మ ఇండ్లు తెచ్చాడు. రెండో విడత ఇండ్లు లేని వారికి అందరికి ఇండ్లు అందేలా చూస్తానని తెలిపారు. రేషన్ కార్డులు రుణమాఫీ గత ప్రభుత్వం చేయలేని పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, మాజీ ఎంపీపీ చలమల జగదీశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తగుల సర్వయ, మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరెడ్డి యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్లు మరియు ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మేజర్ న్యూస్:**



గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా సొంత గ్రామమైన వలిగొండలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన వేముల వీరేశం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం మాధవ ఏడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కందగట్ల రజిని తమ సమీప అభ్యర్థిపై 712 ఓట్ల మెజారిటీతో అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. శనివారం సాయంత్రం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నివాసంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లను, వార్డ్ మెంబర్ లను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి,లారీ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మహేంద్ర చారి, లక్ష్మణాచారి, మహేశ్వర్ రెడ్డి,పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎన్నుకోవాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికలలో ఎన్నుకోవాలని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే గుండ్లబావి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థి నందగిరి వెంకటేష్ గౌడ్ ను సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆదివారం చౌటుప్పల మండల పరిధిలోని గుండ్లబావి గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి నందగిరి వెంకటేష్ గౌడ్ తోపాటు ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నందగిరి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..గ్రామ భద్రత విషయంలో ఆడపిల్లల, మహిళల రక్షణలో రాజీ లేని నిర్ణయాలు తీసుకుంటానని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని వార్డు సమస్యలను దృష్టికి తీసుకువచ్చిన వెంటనే త్వరితగతన పరిష్కారం చేస్తానని తెలిపారు. ఇంటింటికి ఉచితంగా స్వచ్ఛమైన నీటిని అందజేస్తానని అన్నారు. పట్టణాలకు సమానంగా గ్రామంలో సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. అనునిత్యం ప్రజల రక్షణ కోసం నిఘా నేత్రలు ఏర్పాటు చేస్తానని అన్నారు. మహిళల కోసం స్వయం సమృద్ధి సంఘాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధి ముందు ఉండడానికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ప్రజలను కోరారు.కార్యక్రమంలో బీజేపీ,భారాస ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాలా సేవలో ఉద్యోగం వదులుకొని సర్పంచిగా గెలిచిన కందగట్ల రజని



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మేజర్ న్యూస్తపాల సేవలో ఉద్యోగం వదులుకొని ఓ మహిళ ఉద్యోగురాలు సర్పంచిగా ఎన్నికయింది. తమ సమీప అభ్యర్థి 712 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. దాదాపుగా 32 ఏళ్ల పాటు తపాల శాఖలో జిడిఎస్ గా ఉద్యోగం చేసిన ఆమె ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో తన రెండేళ్ల సర్వీస్ వాలెంటర్ వదులుకొని రాజకీయాల్లోకి వచ్చింది. ఏకగ్రీవ సర్పంచ్ కావాల్సి ఉండగా చివరి నిమిషంలో ట్విస్టు తో ఎన్నికలలో నిలిచింది. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన కందగట్ల రజని యాదవ రెడ్డి డాక్ సేవక్ ఇదే గ్రామ తపాల బ్రాంచ్ పోస్ట్మాస్టర్ గా ఉద్యోగం చేస్తున్నారు. రజని భర్త వి శ్రాంత ఉపాధ్యాయుడు అయితే గ్రామానికి ఒక్కసారైనా సర్పంచ్ కావాలని ఆకాం క్ష ఆ కుటుంబానికి ఉంది. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడుగా ఉన్న యాదవ రెడ్డి ఉద్యోగ పదవి విరమణ ఉన్న తర్వాత రాజకీయాల వైపు ఆసక్తి చూపారు. 2018 లో ఎన్నికలు జరిగిన పోటీలలో ఓటమిపాలయ్యారు. దీంతో ప్రజల్లో సేవ చేయాలనే సంకల్పంతో సమీప అభ్యర్థి పై అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.

## కోతులారం సర్పంచ్‌గా జాల జంగయ్య ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం కోతులారం గ్రామ సర్పంచ్‌గా జాలజంగయ్యను మేమంతా మీవెంటే అంటూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించారు. ఈ నెల 11 న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోట శేఖర్ సూచనలతో జాల జంగయ్య బరిలో నిలిచారు. గురువారం వెలువడిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో తన సమీప ప్రత్యర్థి జాజుల కోటయ్యపై 49 ఓట్ల మెజారీతో గెలుపొందారు.ఫలితాల అనంతరం ప్రజల నమ్మకం, మద్దతుతో విజయం సాధించడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు బాణాసంచా కాల్చి, ఆనందోత్స వాలతో సంబరాలు జరుపుకున్నారు.కార్య కర్తలు, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ ఆధ్వర్యంలో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఇది వ్యక్తిగత విజయం కాదని, కోతులారం గ్రామ ప్రజల విజయం అన్నారు. అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చావా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ చావా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 128 వ ఉచిత మెగా వైద్య శిబిరం పట్టణంలోని పహాడీ నగర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా బీపీ షుగర్ , న్యూరోపతి, బి ఎం డి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత జనరల్ పిజిషియన్ డాక్టర్ చావా రాజ్ కుమార్ దంత వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేష హాస్పిటల్ ఇంచార్జ్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు బిపి షుగర్ న్యూరోపతి బిఎండి మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం వల్ల వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని, తద్వారా గ్రామ ప్రజలలో దీర్ఘకాలిక వ్యా ధుల పట్ల అవగాహన కలిగి క్రమం తప్పకుండా వ్యాధి యొక్క తీవ్రతకు



సంబంధించి పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని డాక్టర్ తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 100 మదికి పైగా పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేసినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని ఇప్పర్తి గ్రామంలో ఆదివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పర్తి చర్చి ఫాదర్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చీమల రాజు యాదవ్, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, రేవెల్లి నర్సింహా, వార్డ్ మెంబెర్స్ గాదె సురేష్ లను ఘనంగా సన్మానించారు.అనంతరం వారితో కలిసి ఫాదర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈరటి శ్రీశైలం యాదవ్, పాసు శ్రీశైలం యాదవ్,ఆడెపు అనిల్, బాకీ మహేష్, అంతటి సతీష్,రెవెల్లి యాదయ్య, బాకీ శ్రీక్రాంత్,ఆడెపు సూర్యతేజ, చీమల రాకేష్ యాదవ్, చీమల వెంకటేష్ యాదవ్, ఆవుల సంపత్ కుమార్ యాదవ్,రాపోలు నాగరాజు,ఆవుల వాసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి క్షేత్రంలోనిత్యారాధనలు
## యాదగిరిగుట్టలో భక్తజన సందోహం



**యాదగిరి కొండ మేజర్ న్యూస్ః** పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. వరుస సెలవులుఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు..భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ధర్మ దర్శనం.రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారా యణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## బోసిపోయిన కోదాడ
## ఓట్లకోసం పల్లెలకు తరలివెళ్లిన పట్టణవాసులు



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ నియోజకవర్గంలో నీ పల్లెల్లో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల లో ఓటు వేసేందుకు కోదాడ పట్టణంలో నివాసం ఉంటున్న పల్లె ప్రజలంతావారి గ్రామాలకు తరలి వెళ్ళటంతో కోదాడ పట్ట ణం బోసిపోయినట్టుగా నిర్మానుషంగా కనబడింది. నిత్యం విపరీతమైన రద్దీతో ఉండే కోదాడ పట్టణం లో పల్లెల్లో ఓటు ప్రభావంతో పాటు ఆదివారం కావడంతో మరింత నిర్మాణస్యంగాకనిపించింది.చాలావరకు వ్యాపారాలు,దుకాణాలు హొ టల్లు, టి కోట్లు సైతం మూతబడి ఉన్నాయి. పోలింగ్ ఒకరోజు ముందు శని వారం నుండి ప్రజలుపల్లెలకు వెళ్లేందుకు ఆర్టీసీబస్టాండ్ వద్ద రద్దీ కనిపించింది.

## ప్రజా సమస్యలే ప్రధానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** ప్రజా శ్రేయస్సే లక్ష్యమనిచౌటుప్పల మండల పరిధిలోని పంతంగి బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిర-సం జీవ అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అర్హు లైన వృద్ధులకు, వితంతవులకు పెన్షన్ అందేలా కృషి చేస్తానన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలన్ని శాశ్వత పరిష్కరంకై పాటుపడుతునన్నారు. నిఘా నేత్రలు పునర్ ద్ధరణ చేస్తామన్నా రు.గ్రామంలో ఉన్న కోతుల బెడద, కుక్కల నుండి రక్షణ కల్పిస్తామన్నారు.వివిధ వృత్తిలో పనిచేస్తున్నా ప్రతి కార్మికుడికి భీమా కల్పిస్తామన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు.ఆమె వెంట మహిళ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బీర్లను కలిసిన తుర్కపల్లి నూతన సర్పంచ్



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రాన్ని అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సేవకుడిగా ఉండి,అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన తుర్కపల్లి సర్పంచ్ సోమొల్ల వెంకటేశం అన్నారు. ఆది వారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యా దపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన సర్పంచ్ ప్రభుత్వ విప్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ వార్డు సభ్యులు, కవితా రాజమల్లు, అరవింద్, నాజీర్, జాన్సన్, పాల్గొన్నారు.

## మాదగోని దుర్గయ్య కుటుంబానికి పరామర్శ



**చిట్యాల,మేజర్ న్యూస్ః** తాళ్ళ వెల్లంల ఇండ్ల స్థలాల భూ పోరాటం లో కీలక పాత్ర పోషించిన వారు మాదగోని దుర్గయ్య అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.చిట్యాల మండలం తాళ్ళ వెల్లంల లో ఇటీవల మరణించిన దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.దుర్గయ్య పాల సంఘం చైర్మన్ గా, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గా పని చేసి, మంచి గుర్తింపు తెచ్చు కున్నారు అని కొనియాడారు.కడవరకు కమ్యూనిస్టు గా ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, దుర్గయ్య సోదరులు మాదగోని భిక్షపతి, యాదయ్య, కుమారుడు శివ ప్రసాద్, కుటుంబ సభ్యులు నీలమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా దాసరి గోవర్ధన్ ఘన విజయం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలంలో బీరెల్లి గూడెం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయింది.సర్పంచ్ ఎన్నికలలో గ్రామం బీసీ జనరల్ కు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా దాసరి గోవర్ధన్ ఎన్నికల బరిలో నిలిచారు.ఈ నెల 11 న జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో తన సమీప బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిపై 7 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఫలితాల అనందతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, యువకులు ,మహిళలు బాణా సంచా కాల్చి ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకు న్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ఆధ్వర్యంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానన్నారు.గ్రామంలోని పాత రహదారుల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం,తాగునీటి సమస్యల పరిష్కారం కోసం శాశ్వత చర్యలు చేపడతనన్నారు. డ్రైనేజీ వ్యవస్థ మౌలిక వసతుల బలోపేతం,గ్రామ పరిశుభ్రత, శానిటేషన్ నిర్వహణలో తీసుకుంటానన్నారు.

## ఘనంగా గంగా భవాని సంప్రోక్షణ పూజలు



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల జాన్ పహాడ్ రోడ్డులో గల శ్రీ శ్రీ గంగా భవాని ఆలయాన్ని సుమారు 13 లక్షల రూపాయలతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్య గూడెం గ్రామానికి చెందిన దాత కంభం సీతారామరెడ్డి పునర్నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం ఆది వారం వేద పండితుల ఆధ్వర్యంలో లింగాల అయ్యగారి చే సంప్రోక్ష మ హా పూజలు, హెూమం, అమ్మవారి సంప్రోక్షణ తదితర కార్యక్రమాలను శాస్త్రక్తంగా ఘనంగా నిర్వహిం చా రు. ఈ సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని కలకోవా గ్రామం, మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఎస్పీ కే. నరసింహ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగాఓటింగ్ విధానం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు అంశాలపై అధికారులను ఆరా తీశారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడేలా అన్ని అవ సం మైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

# కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలి

**నేరేడుచర్ల,మేజర్ న్యూస్‌:** మండలంలోని బోడలదిన్నె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగాల ఉషారాణి సతీష్ రెడ్డిని,వార్డు మెంబర్లుగా సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.ఆదివారం ఆయన గ్రామంలోని పలు వార్డులలో సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ రెండు పార్టీల నాయకత్వం ఆధ్వర్యంలో ప్రచార%శీ% నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగాల సతీష్ రెడ్డి తను సర్పంచిగా లేకపోయినప్పటికీ ఇప్పటికీ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. చర్చికి మూడు గుంటల స్థలం ఇచ్చారని, గ్రామంలో ఇప్పటికే 37 సిమెంటు బెంచీలు వివిధ వార్డులలో వేశాడని, గ్రామపంచాయతీ కార్యాలయానికి ఒక కుంట స్థలం, అంగన్వాడి స్కూలుకు మూడు కుంటల స్థలం దానం చేశాడని,గ్రామంలో అభివృద్ధి జరగాలంటే వంగల ఉషారాణి ని గెలిపించాలన్నారు. గ్రామంలో గ్రంథాలయం, సిసి రోడ్డు, కనకదుర్గమ్మ దేవాలయం నిర్మాణం, గంగమ్మ అమ్మవారి గుడి నిర్మాణం, బొడ్రాయి నిర్మాణం, రామాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు, ముత్యాలమ్మ గుడి, ఈదమ్మ గుడి నిర్మాణం, వ్యవసాయ భూములకు మట్టి రోడ్డు నిర్మాణం, అంగన్వాడి స్కూలు నిర్మాణం జరగాలంటే ఉషారాణిని గెలిపించాలని



కోరారు.ప్రచారంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల సతీష్ రెడ్డి,కొమ్రరాజు వెంకట్, యల్లబోయిన రమణ, యల్లబోయిన వెంకన్న, బొల్లం సైదులు,వంగాల రంజిత్ రెడ్డి, రాజసింహారెడ్డి, యల్లబోయిన శివ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో పోలింగ్ ప్రశాంతం



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారము మండలంలోని 21 గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తం గా 21 గ్రామాలు ఉండగా మొత్తం 26921 ఓటర్లకు గాను 25066 ఓ ట్లు పోలయ్యాయి. సందర్భంగా మండల వ్యాప్తంగా పోలింగ్ 93.11 శాతం గా నమోదయింది. పోలింగ్‌కేంద్రాలను అధికారులు పర్యవేక్షించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దాం.. పల్లె ప్రగతికి బాటలు వేద్దాం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలంలోని పడమటి పల్లి, యల్లారెడ్డి బావి, పడమటి పల్లి పాత్లావత్ తండా, తూర్పు పల్లి గ్రామాలలో కాంగ్రెస్, సీపీఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్ .గ్రామంలో సమస్యల పరిష్కారం తో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని, తన పూర్తి సహకారం ఉంటుందని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తెలివిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ నాయకులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్‌:** గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో గ్రామ పంచా యతీ ఎన్నికల్లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ పైడిమర్ రంగనాథ్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి షేక్ చాంద్ మియా కు మద్దతుగా, గ్రామ శాఖ అధ్యక్షులు కీత సోమయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కాట్రేవుల సైదులు, అతని కాంగ్రెస్ పార్టీలో అనుచరులు చేరారు.

## గ్రామాభివృద్దే ఎజెండా

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కారించడమే ఎజెండా తీసుకుని ముందుకు సాగుతానన్నాని చౌటుప్పల మండల పరిధిలోని తుప్రాన్ పేట బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకి కృషి చేస్తానన్నారు.గ్రామంలో ఆటలు ఆడుకోవడం కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తానన్నారు.నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కోసం కృషి పాటుపడుతమన్నారు. ఆధ్యాత్మికతలో శిథిల వ్యవస్థలో ఉన్న ఆలయలను పునర్నిర్మాణం చేస్తామన్నారు. గ్రామంలో అత్యవసర సమయంలో ఉచిత అంబులెన్సు ఏర్పాటు చేస్తామనన్నారు. కోతుల బెడద నుండి విముక్తి కల్పిస్తామన్నారు. గ్రామఅభివృద్ధి కోసం కతేర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వాదించాలని కోరారు.

## వరికుప్పల భువనేశ్వరి ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం రావిగూడెం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ గా వరికుప్పల భువనేశ్వరి విజయ్ ఎన్నికల బరిలో నిలిచారు.ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పై 200 ఓట్ల మెజార్టీతో వరికుప్పల భువనేశ్వరి విజయ్ గెలుపొందారు. ఎన్నికల ఫలితాలలో సర్పంచిగా గెలవడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల నమ్మకం, మద్దతుతో ఈ విజయం సాధించడం జరిగిందన్నారు. నా భర్త ప్రోత్సాహంతో గ్రామ సమస్యలపై స్పష్టమైన దృష్టి, నిరంతర ప్రజాసేవ, అందుబాటులో ఉండే నాయకత్వం వల్లే ఈ విజయం దక్కిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అందరి సహకారంతో పనిచేస్తాం అని తెలిపారు.గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించిన,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయం



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకుల, కొండమల్లెపల్లి, కేశ్య తండా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు, నేతలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ నేతృత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి గురించి గ్రామస్తులకు వివరించి చైతన్యపరచాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం మనదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, కేసాని లింగా రెడ్డి,రమావత్ దాస్రూ నాయక్, పెద్దిశెట్టి సత్యం,ఎట్టెల్లి రాంబాబు, పిల్లి పరమేష్, నెతళ్ళ ఎల్లయ్య,కుమార్,బట్టు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఫుల్ సింగ్ నాయక్



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** మండల పరిధిలోని రోటిగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ ఫూల్ సింగ్ నాయక్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఆదివారం గడప గడప కు తిరిగి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామం లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని తెలిపారు. గ్రామ ప్రజలు నా గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఆదివారం ఉదయం కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు., యూత్ కాంగ్రెస్ నాయ కులు , వివిధ మోర్చల నాయకులు , 6 మంది వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు , వందలాదిమంది మహిళలు తదితరులు ఉన్నారు.

## ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన దంతూరి స్వామి ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా మిత్రులు,గ్రామ ప్రజలు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దంతూరి స్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చందు,పేరపు స్వామి,కొరుటూరి ఉపేందర్, పల్లెబాలరాజు, సిద్ధులు, రవి,మహేందర్‌తో పాటు గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న వైడనింగ్ వర్క్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు వైస్ ఫిట్టింగ్ చేయడానికి ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పవర్ సప్లై నిలిపివేయడం జరుగుతుందని నార్కట్ పల్లి గ్రామ వినియోగదారులు సహకరించాలని ఏ ఈ చంద్రశేఖర్ రావు మీడియాకు తెలిపారు.

# కమ్యూనిస్టుల కంచుకోట ఎలగలగూడెంలో కాంగ్రెస్ జోరు..!

## సీపీఐ ఎమ్మెల్సీ సొంత గ్రామంలో 131 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:**ఎమ్మెల్సీ సొంత గ్రామంగా, ఎన్నాళ్లుగానో కమ్యూనిస్టుల కంచుకోటగా పేరొందిన మండలంలోని ఎలగలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీర్వారి నాగమణి ఆంజనేయులు సీపీఐ అభ్యర్థిపై 131 ఓట్ల భారీ ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎలగలగూడెం గ్రామంలో సాగుతున్న కమ్యూనిస్టుల రాజకీయ ఆధిపత్యానికి గ్రామ ప్రజలు తెరదించారు.సర్పంచ్ తో పాటు 8 వార్డులు ఉన్న ఎలగలగూడెం గ్రామంలో 4 వార్డులు బారీ మెజారితో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది ఉపసర్పంచ్ పదవి సైతం కైవసం చేసుకొన్నారు.గ్రామ ఉప సర్పంచ్ గా మొదటి వార్డ్ నుండి గెలుపొందిన దాం మంజుల శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ఫలితాలతో గ్రామంలో కమ్యూనిస్టులకు ఇక ప్రజల్లో ఆదరణ లేదన్న స్పష్టమైన సంకేతం వెళ్లిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలను పట్టించుకోని పాత తరం రాజకీయాలకు చెక్ పెట్టి, అభివృద్ధి కోరే కొత్త రాజకీయాలకు ఎలగలగూడెం గ్రామం బాట వేసినట్లు అయింది.ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి కీలక భూమిక పోషిస్తూ ఎన్నికల ప్రారంభం నుంచి చివరి వరకు ముందుండి నడిపిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంలో ఆయన కీలక పాత్ర పోషించాడు.విజయం అనంతరం తీర్వారి నాగమణి ఆంజనేయులు మాట్లాడుతూ,ఈ విజయం నా వ్యక్తిగత విజయం కాదన్నారు. ఎలగలగూడెం గ్రామ ప్రజల గెలుపు అని,రాబోయే రోజుల్లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అండతో ఎలగలగూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే నా ఏకైక లక్ష్యం అన్నారు. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయను అని స్పష్టం చేశారు.ఈ ఘన విజయంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింత బలపడింది.

## గ్రామ ప్రజలే నా బలం.. గ్రామ అభివృద్దే నా ధ్యేయం..



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొంత గోని. యాదమ్మ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఆదివారం గడపగడప తిరిగి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని తెలిపారు. పోలేపల్లి రాంనగర్ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా ఆదివారం ఉదయం కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు. ,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు , 10 మంది వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు , వందలాదిమంది మహిళలు తదితరులు ఉన్నారు. . సర్పంచ్ అభ్యర్థి దొంతగోని .యాదమ్మ. మాజీ ఎంపీటీసీలు. మునుకుంట్ల. శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల. జంగయ్య గౌడ్, మాజీ డైరెక్టర్. దుబ్బాకుల. మదార్, వన మైసమ్మ గుడి చైర్మన్. సిద్ధగొని .కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడుదూటి. శంకర్ . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఐ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కొరటికల్ సర్పంచ్ గా అద్దంకి రామలింగయ్య ఘన విజయం

## అత్యధిక మెజారిటీతో తీర్పునిచ్చిన కొరటికల్ గ్రామ ప్రజలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం కొరటికల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా అద్దంకి రామలింగయ్య పోటీలో నిలిచారు.గ్రామ ప్రజల నమ్మకం, మంచితనానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన అద్దంకి రామలింగయ్యను కొరటికల్ గ్రామ ప్రజలు అఖండ మెజారిటీతో సర్పంచిగా ఎన్నుకున్నారు.అద్దంకి రామలింగయ్య గెలుపు మునుగోడు మండలంలోనే అన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల కంటే అత్యధికంగా 908 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి, అభివృద్ధి కోరుకునే నాయకత్వానికే తమ మద్దతు ఉందని చాటి చెప్పారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మునుగోడు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మందుల బీరప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టి కృషి ఫలితంగా ఈ ఘన విజయం సాధ్యమైందనీ గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇంటింటి ప్రచారం, ప్రజా సమస్యలపై అవగాహన, పారదర్శక పాలన హామీలు ప్రజలను ఆకట్టుకున్నాయని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికల ఫలితాలు వెలువడగానే కొరటికల్ గ్రామంలో సంబరాలు హోరెత్తాయి. కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ నినాదాలతో గ్రామమంతా ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ అద్దంకి రామలింగయ్య మాట్లాడుతూ,ఈ విజయం నాది కాదనీ, కొరటికల్ గ్రామ ప్రజల విజయం అన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొరటికల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను అని తెలిపారు.ఈ విజయం మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని అందించడంతో పాటు, రాబోయే స్థానిక సంస్థల పాలనకు దిశానిర్దేశం చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోందనీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆశీర్వదించి గెలిపించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి జరిగే సాధారణ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి, టిడిపి బిజెపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి కాశ గోని.వెంకటయ్య గ్రామంలో 14 వార్డులలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో రేపు మూడో విడత జరిగే సర్పంచ్ ఎన్నికల్లో 17వ తారీకు సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తానని ప్రజల హర్షద్వానాల మధ్య చెప్పారు. టిడిపి భాజపా బలపరిచిన 14 మంది వార్డు నెంబర్లు, మహిళలు, వెంకటయ్య అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థి వెంకటయ్య మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గోడకొండ్ల గ్రామంలో గతంలో ఎవ్వరు లేని మెజార్టీ తాను ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తానని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామంలోని కోట మైసమ్మ దగ్గర పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, వార్డు నెంబర్లు, తదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నూతన సర్పంచ్ ప్రత్యేకపూజలు

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి గ్రామ పంచాయతీఎన్నికల్లో సర్పంచ్ భారీ మెజార్టీతో గెలుపొందిన జేరిపోతుల భారత్ గౌడ్ నార్కట్ పల్లిలో స్ఫూర్తి కాలేజి దగ్గర గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రేణుక ఎల్లమ్మ దేవాలయ వ్యవస్థాకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులుఅర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహ చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ.కాశీ విశ్వేశ్వర స్వామి.కాళి మాత. ఆంజనేయ స్వామి. కాళభైరవ విగ్రహాలకు.అభిషేకాలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరంసర్పంచ్ జేరిపోతుల భారత్ భక్తులను ఉద్దేశించి మాట్లాడు తూ నేను అమ్మవారి దగ్గరవచ్చి నేను గెలుసై మెన్ రోడ్ నుంచి సి.సి రోడ్డు వేపిస్తాను. మరియుడైనేజి వాటర్ కాలువా వేరే మార్గం గుండా వేర్పాటు చేస్తాను ఆయన అన్నారు. ఈకార్య క్రమంలో సహాయఅర్చకులు మణికంఠ చార్యులు, విక్రమ శర్మ,నవీన్ శర్మ,వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను యాదవ్,వడ్డెగొని రామలింగం గౌడ్ రమ్య,దంపతులు గురిజ రామ చంద్రులు,క్రాంతి,బండారు గణేష్,ఉపేందర్,మహేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే నాలక్ష్యం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



గ్రామఅభివృద్దే ప్రధాన లక్ష్యమని చౌటుప్పల మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామానికి బిఆర్ఎస్ బలపరిచిన బీజేపీ అభ్యర్థి తంగెళ్ల వెంకటేశం అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీని ఒక మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడం, అబివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అర్హులైన వారందరికీ రేష న్ కార్డు, పెన్షన్ ఇండ్లు అందేలా కృషిచేస్తానన్నారు.విద్య, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠశాల అభివృద్ధి చేస్తామనన్నారు.విధిదీపాలు, సీసీ రోడ్లు, నిఘా నేత్రలు అవసరమైన ప్రతిచోట ఏర్పాటు చేస్తామనన్నారు.యన్ జి ఆర్ ఐ చెరువు నుండి కాలువ ద్వారా సింగారాయ చెరువు వరకు కాలువ నిర్మాణంకై కృషి చేస్తానన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు కతేర గుర్తుపై ఓటు గెలిపించాలని కోరారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడా ఉత్సవాలు



**ఆలేరు, మేజర్ న్యూస్:**ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ప్రాంగణంలో మేరా యువభారత్ – యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో, ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు సహకారంతో నిర్వహిస్తున్న ఆలేరు బ్లాక్ స్థాయి క్రీడా ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా ఉత్సవాలు యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక ధృఢత్వం మరియు క్రమశిక్షణను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందసోమరాజు (రిటైర్డ్ ఉపాధ్యాయులు) హాజరై మాట్లాడుతూ క్రీడలు యువతను మానసికంగా,శారీరకంగా బలపరచడంతో పాటు సమాజంలో ఐక్యతను పెంచుతాయని అన్నారు.ప్రతి యువకుడు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, పూల చంద్రకుమార్, యాట సందీప్, బైరపాక కర్ణాకర్, సీనియర్ క్రీడాకారుడు వాసు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభకు కొదవ లేదని, ఇలాంటి బ్లాక్ స్థాయి క్రీడా ఉత్సవాలు యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ క్రీడా ఉత్సవాల్లో కబడ్డీ, త్రోబాల్, షటిల్ వంటి క్రీడలను నిర్వహించగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల ఆటతీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయడంలో ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించారనినిర్వాహకులు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తామని వారు వెల్లడించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన సర్పంచ్ అభ్యర్థి గుండెపోటుతో మృతి



మునుగోడు,మేజర్ న్యూస్:సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన సర్పంచ్ అభ్యర్థి గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండలంలోని కిస్టాపురం గ్రామంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెన్నగొని కాటమరాజు ఈ నెల 11 న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కిస్టాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.కానీ 143 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పై ఓటమి చెందారు.ఓటమినీ తట్టుకోలేక మనస్థాపంతో ఆదివారం గ్రామంలో ఒక దగ్గర మాట్లాడుతుండగా అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోయాడు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు.అప్పటికే గుండె పోటుతో మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.మృతిని బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.4 రోజుల క్రితం ఓట్ల అందరని ఓట్ల కోసం అభ్యర్థించిన కాటమరాజు, గుండె పోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల ఎన్నికల పూర్తి స్థాయి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే ఉంటుందని జిల్లా ఎస్పి కె నరసింహ ఆదివారంఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల మొదటి, రెండో విడతలలో ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు విజయోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారాదన్నారు. కోడ్ అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల నినియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించమన్నారు. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామనిప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మర్రిగూడ, మేజర్ న్యూస్: యరగండ్లపల్లి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి యాదయ్య తండ్రి గార్లపాటి ముత్తయ్య అనారోగ్యముతో మంరణించారు. విషయం తెలుసుకున్న పులిమామిడి నర్సిమ్మ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదం శాంతమ్మ వెంకటయ్య, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, యరగండ్లపల్లి కాంగ్రెష్ పార్టీ నాయకులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఎన్ఎస్యుఐ మునుగోడు నియోజకవర్గ నాయకుడు ఎర్ర శ్రవణ్(చింటూ) ఓ ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు గ్రామపంచాయతీ ఎన్నికలల్లోవిస్తృతంగాపనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి గ్రామల అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు.

## సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆర్థిక సాయం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి యాదయ్య తండ్రి ముత్తయ్య ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ముత్తయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మద్దతు పేరుతో రాజకీయమా ?



హుజూర్ నగర్, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో మూడో విడత జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలోకి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గంలోని నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న , కల్లూరు, ముకుందాపురం, దాసారం. పలు గ్రామాలలో పర్యటించి బిఆర్ఎస్ పార్టీ నాయకులను పార్టీ అభ్యర్థులను కలిసి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయం అయింది. ఎవరు ఎవరో , ఎవరు ఎవరికి ఎవ రో , చివరికి మిగిలేది ఎవరో అన్నచందంగా రాజకీయాలు తయారయ్యాయి, పోటీ దారులు బలమైన రాజకీయ పార్టీ నుంచి పోటీ చేసినప్పుడు నియోజకవర్గ ముఖ్య నాయకులు ఇన్చార్జీలు ప్రచారానికి వెళ్తూ ఉంటారు కానీ దానికి విరుద్ధంగా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రచారానికి రాక పోగా బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీలోకి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రెండు రోజుల్లో జరగ బోయే గ్రామపంచాయతీ ఎన్నికల పరిధిలోని గ్రామాలలో బి ర్ ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను బిజెపి బలపరిచిన అభ్యర్థుల ప్రచారంలో భాగంగా కలుస్తున్నట్లుగా వివిధ గ్రామాలకు కలియ తిరగడం పలు అనుమానాలకు తావిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్న పరిస్థితి. నిజానికి బిజెపికి ఏ గ్రామం లోనూ బలమైన పట్టు లేనప్పటికీ , ఇటు అభ్యర్థులను నిలపలేకపోవడం దాదాపు అన్ని గ్రామాలలో ఉన్న కొద్దిమంది కార్యకర్తలు బిఆర్ఎస్ కు మద్దతు ప్రకటిం చడం, బిజెపి కి బద్ద విరోధులైన కమ్యూనిస్టులు సైతం కొన్నిచోట్ల బిజెపి మద్దతు ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం రాజకీయంగా ఎవరు శత్రువులో ఎవరు మిత్రులు తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది.

## ఒట్టేసి చెప్పు..నిజంగా నాకే ఓటు వేశావా..?

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భలే చిత్ర విచిత్రాలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల ప్రచారం మొదల నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు సంబంధిత నామినేషన్ వేసిన అభ్యర్థులు ఓటర్లు బాగానే ఉన్నా ఫలితాలు వేలువడ్డ రెండు రోజుల తర్వాత ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గెలిచిన అభ్యర్థులు సంతోషంతో పండగ చేసుకుంటున్న సందర్భంలో మండలంలోని కొన్ని గ్రామాల్లో ఓడిన అభ్యర్థులు ఒక రకమైన మనోవేదనకు గురై ఓటర్ మహాశయులపై విరుచుకుపడుతున్నారు. ఒట్టేసి చెప్పు నువ్వు నాకు నిజంగానే ఓటు వేసావా అనేవారు కొందరైతే. నేను ఓడిపోయాను కాబట్టి నా పైసలు నాకు ఇచ్చేయమని ఓటర్లకు హుకుం జారీ చేస్తున్నారు మరికొందరు. ఎన్నికల ముందేమో డబ్బులు ఇచ్చి నాకే ఓటు వేయమని కాళ్లకు దండం పెట్టి గెలిచిన అభ్యర్థులు కొందరైతే. అదే ఓటరు మహానుభావుల కాళ్లకు దండం పెట్టి ఓడిన తర్వాత ఓటర్ మహాశయులను గల్లా పట్టుకొని అడిగే అభ్యర్థులు కొందరు ఉన్నారు. డబ్బులు వెనక్కి ఇచ్చేయా లంటూ ఒక నూతన సాంప్రదాయానికి తెరలేపుతున్నారు. డబ్బులు వసూలు చేసే ఓడిన అభ్యర్థులకు సైతం ఓటర్ల నుంచి గట్టి విమర్శలు సైతం వెలుతున్నాయి. బహుశా ఇదేనేమో అవసరం ఉన్నప్పుడు కాళ్లు అవసరం తీరాక జుట్టు పట్టుకోవడం అంటే.ఏదేమైనా ఓటుకు నోటు గ్రామాలలో భలే చిత్రవిచిత్రాలను చూపిస్తుంది.

## శక్తివంచన లేకుండా పనిచేస్తా



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**గ్రామఅభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని చౌటుప్పల మండల పరిధిలోని అల్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ బలపరిచిన బీజేపీ అభ్యర్థి టేకుల మంజుల-దిలీప్ రెడ్డి అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నిరంతరం గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.రైతులను సేంద్రియ ఎరువుల వ్యవసాయంపై అవగాహన కలిపిస్తమన్నారు. కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషిచేస్తున్నన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. ప్రధానంగా విద్య, వైద్యంపై కృషి చేస్తూనన్నారు.ఆమె వెంట కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.